మనం
కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్
ఆదివారం | 23 | ఏప్రిల్ | 2023 | పేజీలు : 5

## భక్తిశ్రద్ధల మధ్య రంజాన్ వేడుకలు

2 లో



# అన్నదాతకు కన్నీటి కడగండ్లు

- అకాల వర్షాలకు మరోసారి నష్టం
- మార్కెట్ యార్డులోని ధాన్యం వర్షం పాలు



కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 22 (మనం న్యూస్): ప్రకృతి ప్రకోపానికి అన్నదాతలకు కన్నీటి కడగండ్లే మిగులుతున్నాయి. ఆరుగాలం కష్టించి పండించిన పంటలను అకాల వర్షాలు నిండా ముంచుతున్నాయి. నిన్న మొన్నటి వరకు కురిసిన అకాల వర్షాలు చేతికందే సయమంలో పంటలను ధ్వంసం చేయగా, శనివారం కురిసిన వర్షాలు అమ్మకం కోసం ఉంచిన ధాన్యాన్ని నీటి పాలు చేశాయి. గత మూడు రోజులుగా వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పుల కారణంగా కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని అనేక పంటలు, తోటలు ధ్వంసమవుతున్నాయి. గురు, శుక్రవారాల్లో వీచిన ఈదురు గాలులతో జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో మామిడి కాయలు నేలరాలి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. శనివారం కురిసిన వర్షానికి జిల్లాలోని జమ్మికుంట, చొప్పదండి, చిగురుమామిడి, రామడుగు, కరీంనగర్ మండలాలతో పాటు, పెద్దపల్లి జిల్లాలోని సుల్తానాబాద్, కాల్వశ్రీరాంపూర్ తదితర మండలాలు, జగిత్యాల జిల్లా మెట్‌పల్లి, మేడిపల్లి, కోరుట్ల తదితర మండలాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయానికి తీసుకువచ్చిన ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. మల్యాల మండలం కొండగట్టు సమీపంలో తాడిచెట్టుపై పిడుగు పడడంతో ముత్యం మల్లేశ్ అనే గీత కార్మికుడు మృత్యువాతపడ్డాడు. ఈదురుగాలులు వర్షాల కారణంగా పలు ప్రాంతాల్లో చెట్లు విరిగిపడి రవాణాకు ఇబ్బందులేర్పడ్డాయి. పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.




**జమ్మికుంటలో...** శనివారం కురిసిన అకాలవర్షాలు మరోసారి అన్నదాతలను నష్టాల పాలుచేసింది. సాయంత్రం జమ్మికుంట ప్రాంతంలో కురిసిన వర్షానికి పాత మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రంలో విక్రయం కోసం రైతులు ఉంచిన ధాన్యం పూర్తిగా నీటి పాలైంది. ఊహించని విధంగా ఒకే సారి వర్షం కురవడంతో ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతులు నానా అవస్థలు పడ్డారు. స్థానిక కొనుగోలు కేంద్రంలో సరైన టార్పాలిన్ కవర్లు అందుబాటులో లేకపోవడంతో అనేక మంది రైతులు తీసుకువచ్చిన ధాన్యం అంతా వర్షపు నీటి పాలైంది. తడిసిన ధాన్యాన్ని ఎలా అమ్ముకోవాలో తెలియక రైతన్నలు అయోమయంలో పడ్డారు.



సెంట్రల్ ఇంటలిజెన్స్ సిఐ వేధింపులు భరించలేక..

## రియల్ ఎస్టేట్ వ్యాపారి శ్యామ్ ఆత్మహత్య

5 లో



## అకాల వర్షంతో అన్నదాతల బతుకులు ఆగం

శంకరపట్నం, ఏప్రిల్ 22 (మనం న్యూస్): శంకరపట్నం మండలంలో శనివారం కురిసిన వర్షం రైతన్నల బతుకులను మరో సారి ఆగం చేసింది. ఆరుగాలం శ్రమించి పండించిన పంటలను విక్రయిం చేందుకు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన అన్నదాతలను వర్షం నిండా ముంచింది. మండలంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు విక్రయానికి తీసుకుని వచ్చిన వరి ధాన్యం వర్షపు నీటితో తడిసి ముద్దయింది. దీంతో రైతన్నలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరో రెండు రోజులపాటు వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున రైతులు గుబులు చెందుతున్నారు. తడిసిన ధాన్యాన్ని ఎలా విక్రయించాలని దిగులుపడుతున్నారు.



# భక్తిశ్రద్ధల మధ్య రంజాన్ వేడుకలు

జమ్మికుంట, ఏప్రిల్ 22 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణం కోరపల్లి రోడ్డులోని ఈద్గాలో రంజాన్ వేడుకలను శనివారం భక్తి శ్రద్ధల మధ్య నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వరరావులు కలిసి ముస్లిం సోదరులతో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. బిజిగిరి షరీఫ్ ఈద్గాలో మతగురువులు మౌలానా మహ్మద్ నౌమాన్ హాష్మి, మౌజన్ ఖాజా పాషా ప్రత్యేక నమాజ్‌తో పాటు ఖురాన్ లోని సూక్తులను చదివి వినిపించారు. దాన గుణానికి నిదర్శనంగా పేదలకు ఫిత్ర, వస్త్ర దానంతో పాటు షీర్ కూర్మాను





పంచారు. ఈ సందర్భంగా బిజిగిరి షరీఫ్ గ్రామ సర్పంచ్ రాచపల్లి సదయ్య, ఎంపీటీసీ సభ్యులు రాచపల్లి రాజయ్య, కోరపల్లి సర్పంచ్ గీరవేన రమా రాజయ్య, మాజీ సర్పంచ్ యుగంధర్ రెడ్డిలను దర్గా కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కో-ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ రఫీ, మాజీ మండల కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ అంకుషావలి, సయ్యద్ సమీర్, దర్గా ఈద్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్, ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ కరీం, స్థానిక కౌన్సిలర్లు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కును అందించిన శ్రీనాథ్ గౌడ్



ఇల్లంతకుంట, ఏప్రిల్ 22 (మనం న్యూస్)ః వంతడుపుల గ్రామానికి చెందిన యామ రాజుకు మంజూరైన 28వేల రూపాయల విలువైన చెక్కును ఇల్లంతకుంట వైస్ ఎంపిపి సుదగోని శ్రీనాథ్ గౌడ్, సర్పంచ్ కట్ట వెంకట్ రెడ్డిలు అందించారు. ఈ సందర్భంగా శ్రీనాథ్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం పేదల పాలిట వరంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బోయిని పద్మ పర్శరాములు, వార్డు సభ్యులు అన్నాడి నవీన్ రెడ్డి, దురుముట్ల శ్రీనివాస్, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీలను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



కొత్తపల్లి, ఏప్రిల్ 22 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా కొత్తపల్లి పట్టణ 11వ వార్డు కౌన్సిలర్ చింతల సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నవ యుగ యూత్ అసోసియేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన నవయుగ యూత్ కప్ టెన్నిస్ బాల్ ఇన్విటేషన్ క్రికెట్ టోర్నమెంట్‌ను మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు శనివారం ప్రారంభించారు. వివిధ ప్రాంతాల నుండి మొత్తం 40 జట్లు పాల్గొననున్న ఈ పోటీల్లో విజేతగా నిలిచిన జట్లకు ప్రథమ బహుమతిగా 30 వేల రూపాయలు, రెండవ బహుమతి 15 వేల రూపాయలు తో పాటు ట్రోఫీలను బహుకరించనున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ చింతల సత్యనారాయణ రెడ్డి నవయుగ అసోసియేషన్ సభ్యులకూ జెర్సీలు అందించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు మాట్లాడుతూ ఆటల్లో గెలుపోటములు సహజమని, ప్రతి క్రీడాకారుడు పట్టుదలతో ఆడి విజయం సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు గండు రాంబాబు, జేరిపోతుల మొండయ్య, మానుపాటి వేణుగోపాల్, నవయుగ యూత్ ఆర్గనైజర్స్ ప్రేమ్ కుమార్, జనార్ధన్, ప్రవీణ్, వినోద్, సురేష్, శ్రవణ్ , రాహుల్, నందు తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిగ పంపిణీ



కరీంనగర్,ఏప్రిల్22( మనం న్యూస్): నగరంలోని రాజస్థానీ సేవ సమితి మార్వాడి యువ మంచ్ ఆధ్వర్యంలోనగరంలోని కోర్టు చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణి కార్యక్రమాన్ని మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జయపాల్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా కొత్త జయపాల్ రెడ్డి మాట్లాడుతూ రాజస్థానీ సేవ సమితి మార్వాడి యువ మంచ్ వారు చేపడుతున్న సేవ కార్యక్రమాలను కొనియాడారు. ప్రతి వేసవిలో మజ్జిగ వితరణ చేస్తూ నగర ప్రజల దాహార్తిని తీర్చడమే కాకుండా పలు సామాజిక కార్యక్రమాలతో బాసటగా నిలుస్తున్న మార్వాడి యువకులను అభినందించారు.ఈ కార్యక్రమం లో కొత్త జయపాల్ రెడ్డి మిత్ర మండలి సభ్యులతో పాటు , మార్వాడి యువకులు పాల్గొన్నారు.

## వర్షానికి నేల కూలిన భట్టి విక్రమార్క టెంట్లు

### నీటి పాలైన వంట సామాగ్రి



జమ్మికుంట, ఏప్రిల్ 22 (మనం న్యూస్)ః సిఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్ర సందర్భంగా ఏర్పాటు చేసిన టెంట్లు శనివారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి నేల కూలాయి. జమ్మికుంట మండలంలో కొనసాగుతున్న పాదయాత్ర సందర్భంగా మడిపల్లి గ్రామం శాంతినగర్ లో బస ఏర్పాటు చేశారు. సాయంత్రం కురిసిన గాలి వానకు వేసిన టెంట్లు ఒక్కాసారిగా కూలిపోయాయి. మొత్తం సామాగ్రి వర్షానికి తడిసిపోయింది. భట్టి విక్రమార్క, ఆయన అనుచరుల కోసం వండిన వంట పదార్థాలన్నీ నీటిపాలయ్యాయి. దాదాపు గంటపాటు కురిసిన భారీ వర్షానికి పాదయాత్ర సామాగ్రి మొత్తం నీటిపాలైంది.

## ఉధారత చాటుకున్న ఉదయ్‌నందన్‌రెడ్డి

వీణవంక-ఏప్రిల్22 (మనం న్యూస్)ః మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన గాజుల పోచయ్య ఇంటిపైన గత నెల లో కురిసిన అకాలవర్షాల వల్ల తాటిచెట్టుపడి ఇల్లు కూలిపోయింది. ఈ విషయాన్ని తన అనుచరులతో తెలుసుకున్న యూప్ టీవి అధినేత పాడి ఉదయ్‌నందన్‌రెడ్డి శనివారం బాధిత కుటుంబానికి ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం ప్రకటించి తన అనుచరులతో అందజేశారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన కూచనపల్లి సాంబయ్య స్వప్న దంపతుల కుమార్తె ప్రణీత వివాహం సందర్భంగా మా ఇంటి కానుకలో భాగంగా ఐదువేల రూపాయలు ఉదయ్‌నందన్‌రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి దాసారపు ప్రభాకర్, మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్యయాదవ్, వెన్నంపల్లి నారాయణ, గాజుల సమ్మయ్య, తాళ్లపల్లి కుమారస్వామి, దాసారపు లోకేష్, అమృత ప్రభాకర్,గాజుల రాజయ్య, జగన్ ,రాజశేఖర్ ,పస్తాం కుమార్ తదితరులుపాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్


### జడ్పీటీసీ గీకురు రవీందర్



చిగురుమామిడి, ఏప్రిల్ 22(మనం న్యూస్): మతసామరస్యానికి ప్రతీకగా మానవాళికి మార్గదర్శకమైన పండుగ రంజాన్ పండుగ అని జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్ అన్నారు.రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక జడ్పీటీసీ గీకురు రవీందర్ చిగురుమామిడి మజీద్ లో ప్రార్థనలు జరిపి, ముస్లిం కుటుంబ సభ్యులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ నిష్ఠతో కఠోర ఉపవాస దీక్షలను ముగించుకుని భక్తి,శ్రద్ధలతో ఈద్-ఉల్-ఫితర్ వేడుకలు జరుపుకుంటారన్నారు .ఈ వేడుకల్లో జడ్పీటీసీతో పాటు స్థానిక సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు సర్వర్ పాషా, బుర్ర శ్రీనివాస్, పోటు మల్లారెడ్డి,మత గురువు హమీద్ అలీ, సయ్యద్ అంకుష్, మసియొద్దీన్, ఖాజా మొయినొద్దీన్, అలీమొద్దీన్, అస్మత్ పాషా. ఎండి తాజ్ బాబా, ఎండి అంకుష్, యాకుబ్ అలీ, ఇర్ఫాన్, ఇర్షాద్, సోయబ్, ఆఫ్రిద్ పాల్గొన్నారు.

## హైన దాడిలో రెండు లేగదూడల మృతి

### సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఫారెస్ట్ అధికారి



చిగురుమామిడి, ఏప్రిల్22( మనంన్యూస్): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన రాగుల వెంకటేశం, సుందరగిరి గ్రామానికి చెందిన మెడబోయిన తిరుపతి అనే రైతులకు చెందిన లేగ దూడలపై శనివారం తెల్లవారుజామున హైనా దాడి చేసి హతమార్చినట్లు బాదిత రైతులు బోరన విలపిస్తూ తెలిపారు.లేగ దూడలు మృతి చెందిన సమాచారాన్ని ఫారెస్ట్ అధికారి శేఖర్ దృష్టికి తీసుకెళ్లగా వారు ఘటన స్థలానికి చేరుకొని లేగదూడల కళేభరాలను పరిశీలించారు.అనంతరం వన్యమృగాల ఆనవాళ్లను పరిశీలించగా వరి కొయ్య కాలు ఉండడంతో గుర్తుపట్టలేకపోతున్నామని చెప్పారు.దాదాపు మూడున్నర సంవత్సరాల లేగ దూడ 35వేల విలువ ఉంటుందని,తమ ఆవులపై హైనా దాడి చేసి హతమార్చిందని అధికారులకు రైతు వెంకటేశం తెలిపారు.ప్రభుత్వం బాధిత రైతులను ఆదుకోవాలని రైతులు నల్ల గోని రాజా వీరు, రాగుల సుమన్, రమేష్ గౌడ్ వైయస్సార్ తెలంగాణ పార్టీ మండల అధ్యక్షులు కంది శ్రీనివాస్ కోరారు.

## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ఆరేపల్లి, జివిఆర్



మానకొండూరు, ఏప్రిల్ 22 (మనం న్యూస్)ః రంజాన్ పర్వదినం సందర్భంగా మానకొండూరు మండల కేంద్రంలో శనివారం జరిగిన వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, సుడా చైర్మన్ జివి రామకృష్ణారావు, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, జెడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్, సర్పంచ్ రొడ్డ పృధ్వీరాజ్, ఉప సర్పంచ్ నెల్లి మురళిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈద్గా వద్ద ప్రార్ధనలు చేసి ముస్లిం సోదరులతో అలాయ్ బలాయ్ తీసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిట్టల మధు, పిండి సందీప్, యుండింటి శ్యామ్సన్ తదితరులు పాల్గొన్నారు.

## గోశాలను సందర్శించిన లయన్స్ క్లబ్ సభ్యులు



కరీంనగర్, ఏప్రిల్ 22 (మనం న్యూస్)ః కరీంనగర్ బైపాస్ రోడ్డు ప్రాంతంలోని కామాధేనువు గోశాల జ్ఞాన కేంద్రాన్ని శ్రీ రాజరాజేశ్వరి లయన్స్ క్లబ్ సభ్యులు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా గోశాలలోని గోవులకు ఆహారం కోసం 50 కిలోల తెలక పిండిని అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఊకంటి సంపతికుమారి, రాళ్ల బండి శశికళ, శంకర్ ప్రసాద్ రెడ్డి, నరహరి లక్ష్మారెడ్డి, సరళ, గోశాల నిర్వహణ బాధ్యులు రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## యమహా ద్వీచక్ర వాహన నూతన మోడళ్ల విడుదల




కరీంనగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 22 (మనం న్యూస్)ః ద్విచక్రవాహన తయారీ దారు యమహా నూతనంగా ప్రవేశపెట్టిన ఎఫ్‌జడ్ఎక్స్, ఎఫ్‌జడ్ఎస్ వి4.0 మోడళ్లను శనివారం కరీంనగర్ మార్కెట్‌లో విడుదల చేసింది. ఈ సందర్భంగా నగరంలోని శ్రీ వల్లభ మోటార్సులో జరిగిన కార్యక్రమంలో ఆర్టీఏ సభ్యులు తోట శ్రీపతిరావు, సుడా అడ్వయిజరీ కమిటీ సభ్యులు నేతి రవివర్మ, కార్పొరేటర్ గుగ్గిళ్ల జయశ్రీ శ్రీనివాస్‌లు ముఖ్య అతిథులుగా హాజరై వాహనాలను ప్రారంభించారు. అనంతరం శ్రీ వల్లభ మోటార్స్ మేనేజింగ్ పార్ట్‌నర్లు విద్యాధర్, చొల్లేటి అనిల్‌లు మాట్లాడుతూ నూతనంగా ప్రవేశపెట్టిన రెండు మోడళ్లు టిసిఎస్ యొక్క టూ వీలర్ ఫస్ట్ టైమ్ టెక్నాలజీతో పాటు అధునాతన ఫీచర్లతో రూపొందించినట్లు తెలిపారు.

# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

## సుడా చైర్మన్ రామకృష్ణారావు



మానకొండూర్, ఏప్రిల్ 22 (మనం న్యూస్)ః రైతులు పండించిన వరి ధాన్యాన్ని విక్రయించే సమయంలో దళారులను నమ్మి మోసపోవద్దని కరీంనగర్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు, సుడా చైర్మన్ జివి రామకృష్ణారావు అన్నారు. ఊటూర్ సొసైటీ ఆధ్వర్యంలో లక్ష్మీపూర్, వేగురుపల్లి, ఊటూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను జెడ్పిటిసి సభ్యులు తాళ్లపెల్లి శేఖర్ గౌడ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా జివి మాట్లాడుతూ ఏ గ్రేడ్ మద్దతు ధర 2060, బి గ్రేడ్ మద్దతు ధర 2040 రూపాయల మద్దతు ధరకు వరి ధాన్యాన్ని అమ్ముకొని రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు ముద్దసాని ప్రదీప్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ఎడ్ల సతీష్, సర్పంచ్ లు ఎనగందుల సుదర్శన్, రోడ్డ పృధ్వీరాజ్, ఉప సర్పంచ్లు రేమిడి శ్రీనివాస్ రెడ్డి, నెల్లి మురళి, సీఈవో మిట్టపల్లి రవీందర్, డైరెక్టర్లు ఎర్ర మల్లయ్య, జెర్రిపోతుల సతీష్, రాపాక భాగ్యమ్మ, జాంతు లక్ష్మి, కొత్త రామ్ రెడ్డి, కంకణాల నరసింహారెడ్డి , పల్లె సత్యనారాయణ రెడ్డి, నల్లగాసె కొమరమ్మ , దొమ్మటి మల్లేష్, పడాల చక్రవర్తి, మండల సంపత్ రెడ్డి, అసిస్టెంట్ సీఈవో స్వామి రెడ్డి, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు గోపు శ్రీనివాస్ రెడ్డి, నెల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ఆదుకునే చర్యలు చేపట్టాలి

### బిజెపి జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి



కరీంనగర్, ఏప్రిల్ 22 (మనం న్యూస్)ః అకాల వర్షాలు, వడగండ్ల వానతో పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడానికి వెంటనే చర్యలు చేపట్టాలని, రైతులకు నష్టపరిహారం తక్షణమే అందించాలని బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రకృతి వైపరీత్యాలతో, అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడంలో కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఇటీవల అకాల వర్షాలు, వడగండ్ల వానతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామని, ఎకరాకు పదివేల రూపాయలు నష్టపరిహారం చెల్లించి ఆదుకుంటామని ముఖ్యమంత్రి కెసిఆర్ స్వయంగా ప్రకటన చేసినా, నేటికీ కార్యరూపం దాల్చలేదని విమర్శించారు. మాయమాటలు మోసపూరిత వాగ్దానాలతో రైతుల జీవితాలతో కేసీఆర్ ప్రభుత్వం చెలగాటమాడుతుందని మండిపడ్డారు. రైతాంగాన్ని ఆదుకోవడానికి తొమ్మిదేళ్లుగా ఆలోచన చేయడం లేదని, కనీసం నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడానికి కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిన ఫసల్ బీమా యోజన పథకాన్ని రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం అడ్డుకోవడంలో ఆంతర్యం ఏమిటో స్పష్టం చేయాలని కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి రైతాంగాన్ని ఆదుకోవాలనే సోయి లేకుండా పోవడం దారుణమన్నరు. ప్రతి ఏటా ప్రకృతి వైపరీత్యాల కారణంగా రైతాంగం నష్టపోతుంటే కెసిఆర్ ప్రభుత్వం చోద్యం చూస్తుందని ఆయన దుయ్యబట్టారు. ప్రస్తుతం కోత దశలో వరి పంటలున్నాయని, చాలా ప్రాంతాల్లో కోతలు ప్రారంభమై కల్లాలలోనే వడ్ల కుప్పలు పోసుకున్నారని , జిల్లావ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో కురిసిన అకాల వర్షాలకు రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పంటలకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని భయాందోళనలో తీవ్ర ఆందోళనలో అన్నదాతలు ఉన్నారని , వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం భరోసా కల్పించే విధంగా తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతులను ఆదుకోవడానికి చర్యలు చేపట్టి , పంట కొనుగోళ్లను వేగవంతం చేయాలని పేర్కొన్నారు.

## సంపత్ కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నాయకులు



ఇల్లంతకుంట, ఏప్రిల్ 22 (మనం న్యూస్)ః భారతీయ జనతా పార్టీ మండల ఉపాధ్యక్షులు పున్ని సంపత్ కుమారుడు ఇటీవల మరణించగా ఆయన కుటుంబ సభ్యులను బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ, మండల అధ్యక్షుడు నాగ సముద్రాల సంతోష్‌లు శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత మోర్చా మండల ప్రధాన కార్యదర్శి మామిడి హరీష్, నాయకులు పున్ని రాజు, పొట్ల వెంకటేష్, దుర్మొట్ల ప్రశాంత్, గొర్రె అఖిల్, ఓరుగంటి చింటు పాల్గొన్నారు.

## ఈద్గాలను సందర్శించిన జైపాల్ రెడ్డి



కరీంనగర్, ఏప్రిల్ 22 (మనం న్యూస్)ః రంజాన్ పర్వదినం సందర్భంగా కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని పలు ఈద్గాలను మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జైపాల్ రెడ్డి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా రేకుర్తి సాలెహ్ నగర్ లో ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్ధనలో ఆయన పాల్గొన్నారు. ప్రార్ధనలకు వచ్చిన ముస్లీంకు అలాయ్ బలయ్ ఇస్తూ, పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జయపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ముస్లీం సోదరులు అల్లా దయతో సుఖసంతోషలతో ఉండాలని ఆకాంక్షించారు. కరీంనగర్ లో హిందు, ముస్లింలు సోదర భావంతో కలిసి మెలసి పండుగలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త జయపాల్ రెడ్డి మిత్ర మండలి సభ్యులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 22 (మనం న్యూస్)ః సిరిసిల్ల పట్టణంలోని హిమాన్షి పిల్లల ఆస్పత్రి, కామాక్షి హాస్పిటల్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ జిందం కళ మాట్లాడుతూ ఎండలు అధికంగా ఉన్న నేపథ్యంలో బాటసారుల దాహాన్ని తీర్చాలనే సేవా భావంతో కూడిన మంచి ఉద్దేశంతో చలివేంద్రాలను ఏర్పాటు చేసిన కామాక్షి, హిమాన్షి ఆసుపత్రి నిర్వాహకులను అభినందించారు. ఇలాంటి సామాజిక కార్యక్రమాలలో ముందుండడం పట్ల డాక్టర్ సురేంద్ర బాబును కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు వొజ్జల అగ్గి రాములు, డాక్టర్ సురేంద్ర బాబు, కామాక్షి, హిమాన్షి హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను మంజూరు చేయాలని..

# టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

### మద్దతు తెలిపిన వివిధ సంఘాలు, రాజకీయ పక్షాల నాయకులు

జగిత్యాల, ఏప్రిల్ 22 ( మనం న్యూస్)ః జగిత్యాల జిల్లాలోని అర్హులైన జర్నలిస్టులకు నివేశన స్థలాలను వెంటనే మంజూరు చేసి గృహ నిర్మాణాలకు ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా నివేశనా స్థలాలు కేటాయించాలని కోరుతూ సంతకాల సేకరణ చేపట్టారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధ్యావర సంజీవరాజు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.జైపాల్, వెంకటరమణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంతకాల సేకరణ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని మద్ధతు ప్రకటించారు. ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు సిరిసిల్ల శ్రీనివాస్, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, ఐజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ప్రదీప్ కుమార్, ఐజెయు జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లాల రాజేందర్ రెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది సంవత్సరాల నుండి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయిస్తామని పదేపదే వాగ్దానం చేస్తూ దాటవేత ధోరణి అవలంభిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాల కేటాయింపుతో పాటు గృహ నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని కూడా అందించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపుపై ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోతే రాబోవు రోజుల్లో యూనియన్లకు అతీతంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని, నిరాహార దీక్షలకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, మాకు రాజలింగం, కోశాధికారి మేన్నెని శ్రీనివాసరావు, కళాశ్రీ గుండేటి రాజు, బెజ్జంకి సంపూర్ణచారి, లక్ష్మారెడ్డి, అనంతుల కాంతారావు, తుమ్మ కిషోర్, లక్ష్మణ్, సిరిసిల్ల వేణుగోపాల్, కొత్తూరి మహేష్ కుమార్, రాజకుమార్, మహేష్ పటేల్, రేణికుంట శ్రీనువాస్, ఆముద లింగారెడ్డి, కడలి మోహన్‌రావు, రాజేశ్వర్‌రెడ్డి, ఎం.ముఖేష్ రెడ్డి, అక్కినపల్లి బాబు, కాసం శ్రీనివాస్ రెడ్డి, గణేష్ లవంగా, సిరిపురం శ్రీనివాస్, గోనె గంగాధర్, గౌరీశంకర్, బాస మహేష్, రాజేశ్వర్ రెడ్డి లు పాల్గొన్నారు.

**జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలివ్వాలి**

**ః టీపెన్షనర్స్, సీనియర్ సిటిజన్ రాష్ట్ర కార్యదర్శి అశోక్ కుమార్**

జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో పని చేస్తున్న జర్నలిస్టులందరికి ప్రభుత్వం ఇండ్లు లేదా ఇండ్ల స్థలాలు ఇవ్వాలని టీ పెన్షనర్స్, సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ కోరారు. శనివారం జిల్లా కేంద్రంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలనే డిమాండ్ తో ఏర్పాటు చేసిన సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొని హరి ఆశోక్ కుమార్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 40 ఏళ్లుగా జర్నలిస్టులు స్వంత ఇండ్లు లేక అద్దె ఇండ్లలో ఉంటూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. బస్ పాస్‌లపై 100 శాతం రాయితీ కల్పించాలని, బస్ పాసుల్లో కుటుంబ సభ్యులు అందరికీ రాయితీ వర్తింపజేయాలని, రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, జర్నలిస్టులకు జర్నలిస్టు బంధు ప్రకటించాలని, ఈ డిమాండ్లను తీరుస్తూ ఇండ్ల స్థలాలు సత్వరం కేటాయింపు చేయాలని రాష్ట్ర ప్రభుత్వంను కోరారు. టిపిసిసి నాయకులు బండ శంకర్ మాట్లాడుతూ నాటి స్వాతంత్ర్య, నేటి తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర మరువలేనిదన్నారు. జర్నలిస్ట్‌లకు ఇళ్ల స్థలాలు వెంటనే మంజూరు చేయాలని, అలాగే జర్నలిస్టులు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు జర్నలిస్ట్ బంధు పథకం అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేసే జర్నలిస్టుల అవసరాలను తీర్చడంలో ప్రభుత్వం విఫలమైందని శంకర్ ఆరోపించారు.




**సంతకాల సేకరణకు శిబిరానికి వివిధ పార్టీల నాయకుల సంఘీభావం**

జర్నలిస్ట్ ఇండ్ల స్థలాల కోసం చేపట్టిన సంతకాల సేకరణ శిబిరాన్ని పలువురు పార్టీ నాయకులు సందర్శించి జర్నలిస్టులకు మద్దతుగా సంఘీభావం తెలిపారు. బీజేపీ సీనియర్ నాయకులు ఏసీఎస్ రాజు, వనమాల సత్యనారాయణ, జనార్ధన్ రెడ్డి, రాజేందర్, టిడిపి నాయకులు అక్కినపల్లి కాశీనాథం, మాజీ కౌన్సిలర్ గాజుల రాజేందర్, గాజుల నగేష్, బింగి రవి, నాయకులు రాంమోహన్ రావు, జగిత్యాల వర్తక సంఘం అధ్యక్షులు కమటాల శ్రీనివాస్, బిసి నాయకులు ఇట్టే సురేందర్, ఆకుల నాగరాజు, మునిపట్ల లక్ష్మీ నారాయణ, పూర్వ విద్యార్థి నాయకులు ముష్కరి బాలాజీ, వంజరి సంఘం నాయకులు పోతునుక మహేష్ ,రజినీకాంత్, అరె శంకర్, ఉపాధ్యాయ సంఘ నాయకులు బోనగిరి దేవయ్య, డీజిల్ ఆటో సంక్షేమ సంఘం నాయకులు బొల్లి శేఖర్, రిటైర్డ్ మున్సిపల్ కమిషనర్ దేవేందర్, నాయకులు పులి శ్రీధర్, బండారి మల్లికార్జున్, పులి నర్సయ్య తదితరులు జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల డిమాండ్ న్యాయమైందన్నారు.

---

## నాటుసారా తయారీదారుని రిమాండ్



కాల్వ శ్రీరాంపూర్, ఏప్రిల్ 22 (మనం న్యూస్)ః నాటుసారా తయారుచేస్తూ పట్టుబడ్డ కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన సంపంగి మహేష్ అనే వ్యక్తిని పోలీసులు రిమాండ్‌కు తరలించారు. నిందితుడు గతంలో నాటు సారా తయారు కేసులో కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ ముందు హాజరు పరచగా ఒక సంవత్సరం పాటు బైండోవర్ చేశారు. అయినప్పటికీ మహేష్ నాటు సారా తయారు చేస్తూ ఎక్సైజ్ అధికారులకు మరోసారి పట్టుబడ్డాడు. నిందితున్న ఎక్సైజ్ పోలీసులు తహసిల్దార్ ముందు హాజరు పరచగా, అతనికి జైలు శిక్ష విధించగా, కరీంనగర్ జైలుకి రిమాండ్ కు తరలించినట్లు ఎక్సైజ్ సిఐ సిహెచ్ సామ్యూల్ ఆనందరావు తెలిపారు. నాటు సారా తయారుచేసినా, అమ్మినా, సరఫరా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే పీడీ యాక్ట్, కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై శిరీష రెడ్డి, కానిస్టేబుళ్లు మనోహర్, సంపత్ లు పాల్గొన్నారు.

---



### ఆధునిక టెక్నాలజీ సహాయంతో

## మొబైల్ ఫోన్‌ను కనిపెట్టిన పోలీసులు

సిరిసిల్ల, ఏప్రిల్ 22 (మనం న్యూస్)ః కోనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన సురేష్ అనే వ్యక్తి పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ అనే ఆధునిక టెక్నాలజీ సహాయంతో కనిపెట్టిన పోలీసులు శనివారం బాధితునికి అప్పగించారు. సదరు బాధితుడు ఈ నెల 16వ తేదీన కోనరావుపేట నుంచి గూడెం గ్రామానికి వెళ్లే మార్గ మధ్యంలో సెల్ ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. ఈ విషయమై కోనరావుపేట పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు ఆధారంగా విచారణ నిర్వహించిన పోలీసులు సిఇఐఆర్ టెక్నాలజీ సహాయంతో బీబీపేట మండలం యాడారం గ్రామంలోని ఒక వ్యక్తి వద్ద మొబైల్ ఉన్నట్లు కనిపెట్టారు. అనంతరం మొబైల్‌ను స్వాధీనం చేసుకుని జిల్లా పోలీసు కార్యాలయంలో బాధితునికి అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ సిఇఐఆర్ అప్లికేషన్ ద్వారా మొబైల్ ఫోన్‌ను కనిపెట్టి బాధితునికి అప్పగించినట్లు తెలిపారు. దొంగతనానికి గురైనా, పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను తిరిగి పొందడానికి ఈ అప్లికేషన్ దోహదపడుతుందన్నారు. మొబైల్ ఫోన్ పోయిన సందర్భంలో సంబధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. అదే విదంగా ఎవరైనా సెకండ్ హాండ్ ఫోన్ లు కొనే ముందు అప్లికేషన్‌లో ఫోన్ ఐఎమ్‌యిఐ నంబర్లు నమోదు చేసి చెక్ చేసుకోవాలని, తద్వారా ఆ ఫోన్ యొక్క స్టేటస్ తెలుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ నాగేంద్రాచారి, సి.ఐ కిరణ్, ఎస్.ఐ రమాకాంత్, ఐటీ కోర్ ఎస్ఐ కిరణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

---

## ఉత్సాహంగా కృష్ణవేణి హై స్కూల్ వార్షికోత్సవ సంబరాలు



కరీంనగర్, ఏప్రిల్ 22 (మనం న్యూస్)ః స్థానిక కోతి రాంపూర్ కృష్ణవేణి హై స్కూల్ 28వ వార్షికోత్సవ సంబరాలు ఉత్సాహంగా జరిగాయి. పాఠశాల ప్రిన్సిపాల్ ముత్తయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పసుల క్రియేషన్స్ అధినేత పసుల రవికుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆటల పోటీల్లో విజేతలైన విద్యార్థిని, విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా బహుమతులను అందించారు. వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాఉల విశేషంగా అలరించాయి. ఈ సందర్భంగా పాఠశాల ఆధ్వర్యంలో పసుల రవికుమార్ ను శాలువతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో మిమిక్రీ ఆర్టిస్టు యూట్యూబ్ నటుడు యాదగిరి గౌడ్, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, స్థానికులు పాల్గొన్నారు.

# సుందరగిరి వెంకన్న హుండీ ఆదాయం 1లక్షా 30వేలు

## మే1నుండి 9వ వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలు



చిగురుమామిడి ఏప్రిల్ 21, (మనం న్యూస్) : మండల పరిధిలోని సుందరగిరి గ్రామంలో కొలువైన కోర మీసాల శ్రీ వెంకటేశ్వర స్వామి హుండీ ఆదాయం ఒక లక్ష 30 వేల 20 రూపాయలు హుండి ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో కొండపర్తి రాజకుమార్ తెలిపారు. దేవాదాయ శాఖ పరిశీలకులు పాము సత్యనారాయణ అధ్వర్యంలో నిర్వహించిన ఈ హుండీ లెక్కింపు లో ఎంపీటీసీ మేడ బోయిన తిరుపతి, ఆలయ కమిటీ ధర్మకర్తలు నాంపల్లి కొమురయ్య, పెసరి రాధా కృష్ణ ,వంతడుపుల దిలీప్ కుమార్ లు పాల్గొన్నారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కు చెందిన,గోమాత అళివేలు మంగ భజన మండలి సభ్యులు హుండి లెక్కింపులో పాల్గొన్నారు.అనంతరం స్వామివారి బ్రహ్మోత్సవాల కొబ్బరికాయ వేలాన్ని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కు చెందిన చింతల విమల 37 వేల రూపాయలకు దక్కించుకున్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రిక వేద బ్రాహ్మణోత్తము లచే శేషం సత్యనారాయణ, శ్రీనివాసాచార్యులు నరసింహచార్యులుల ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణ మహోత్సవ తేదీల ముహూర్తాన్ని నిర్ణయించారు .మే1నుండి 9వ తారీకు వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయని ఈవో తెలిపారు. మే 1 న మహోత్సవము,మే 5 న స్వామివారి కల్యాణ మహోత్సవం, మే 8న శకతోత్సవం, బండ్లు త్రిప్పుట, 9న రథోత్సవం వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ రికార్డు అసిస్టెంట్ బూట్ల కవిత, రాగి కవిత, వెలదండి ఉమ, పుష్పలత, యాదలక్ష్మి, రాజకళ, పెరుమాండ్ల విజయ, భవ్య వనజ ,కంది ఆంజనేయులు, అశోక్ రాజయ్య , ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వాసుదేవరెడ్డి



కొత్తపల్లి, ఏప్రిల్ 22 (మనం న్యూస్)ః జిల్లా వ్యాప్తంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి రైతాంగానికి ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు వేగవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిలుకూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలో ఏర్పాటు చేసిన ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సిపిఎం నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ రబీ సీజన్లో జిల్లాలో వరి రైతులు ఇబ్బంది పడకుండా కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలన్నారు. గత పది హేను రోజుల నుండి ధాన్యం దిగుబడి వస్తుందని, కల్లాలు, కొనుగోలు సెంటర్ల వద్ద కుప్పలుగా పోసి రైతులు కొనుగోళ్ల కోసం దీనంగా ఎదురుచూస్తున్నారన్నారు. సకాలంలో కొనుగోలు సెంటర్లు ప్రారంభించకపోవడంతో పలువురు రైతులు దళారీల బారిన పడి ధాన్యం తక్కువ ధరకు అమ్ముకుంటున్నారన్నారు. కొనుగోలు సెంటర్లలో టెంట్లు, మంచినీటి సౌకర్యం, గన్ని సంచులు, టార్పాలిన్ కవర్లు, సుతిల్ దారం అందుబాటులో ఉంచాలని ఆయన సూచించారు. అకాల వర్షాలు పడే అవకాశమున్నందున అన్ని రకాలుగా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 353 కొనుగోలు సెంటర్లు ప్రారంభించాల్సి ఉండగా నామమాత్రంగా మాత్రమే ప్రారంభించారన్నారు. ప్రారంభించిన కేంద్రాల్లో కూడా వరి ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన కొనసాగుతున్నాయని ఆరోపించారు. అన్ని ప్రాంతాల్లో తక్షణమే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేసి రైతుల అకౌంట్లో నేరుగా డబ్బులు జమ అయ్యేవిధంగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, అధికారులను డిమాండ్ చేశారు. రైస్ మిల్లర్లు గతంలో సంచికి రెండు కిలోల నుండి 5 కిలోల వరకు తరుగు తీసిన ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు ధాన్యాన్ని తరలించేందుకు ట్రాన్స్‌పోర్ట్ సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని, హమాలి చార్జీలు ప్రభుత్వమే భరించాలని వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.బీమాసాహెబ్, కరీంనగర్ రూరల్ జోన్ కార్యదర్శి కవ్వంపల్లి అజయ్, నాయకులు జె.అంజయ్య, కె.స్వామి, మల్లారెడ్డి, మణిదీప్, వి.స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఛలో పెద్దపల్లి కరపత్రం ఆవిష్కరణ



ధర్మారం, ఏప్రిల్ 22 (మనం న్యూస్)ః మాలల హక్కుల సాధన కోసం ఈ నెల 23న నిర్వహించ తలపెట్టిన ఛలో పెద్దపల్లి కార్యక్రమ కరపత్రాన్ని సంఘం మండల అధ్యక్షులు బొడ్డు రాములు శనివారం ఆవిష్కరించారు. మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో పలు తీర్మాణాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్ఆర్ గార్డెన్స్‌లో జరిగే జిల్లా సమావేశానికి మండలంలోని ప్రతి గ్రామం నుండి మాల సోదర, సోదరీమణులు తరలి వచ్చి విజయవంతం చేసి, హక్కుల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధానకార్యదర్శి దేవి నళినికాంత్, బిఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు భారత స్వామి, ఎంపీటీసీ సభ్యులు సూరమళ్ళ శ్రీనివాస్, నాయకులు దేవి రాజలింగయ్య, దేవి పోచయ్య, దేవి రాజేందర్, దేవి వంశీ, దేవి లావణ్య, దేవి రాజారామ్, పానుగంటి కిషన్, దాసరి స్వామి, దార రాజు కుమార్, దేవి అజయ్, దేవి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

### సెంట్రల్ ఇంటలిజెన్స్ సిఐ వేధింపులు భరించలేక

## రియల్ ఎస్టేట్ వ్యాపారి శ్యామ్ ఆత్మహత్య

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 22 (మనం న్యూస్)ః భూమి విషయంలో డబ్బులు కట్టాలని సెంట్రల్ ఇంటలిజెన్స్ సిఐ గోపాలకృష్ణ ఒత్తిడి, మానసిక వేధింపులు భరించలేక ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం భూపాలపట్నం గ్రామంలో చోటుచేసుకుంది. చొప్పదండి ఎస్ఐ ఉపేంద్ర చారి కథనం ప్రకారం... కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం భూపాలపట్నం గ్రామానికి చెందిన బొడిగె శ్యామ్ అలియాస్ శంభయ్య (55) కరీంనగర్ జిల్లా కేంద్రంలోని విద్యారణపురిలో నివాసం ఉంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో పది నెలల క్రితం కరీంనగర్ కు చెందిన సెంట్రల్ ఇంటలిజెన్స్ బ్యూరో సిఐ గోపాలకృష్ణకు చొప్పదండి మండలం భూపాలపట్నం గ్రామ శివారులో 20 గుంటల భూమి గుంటకు 2లక్షల50వేల రూపాయల చొప్పున మొత్తం యాభై లక్షల రూపాయలకు శ్యామ్ మధ్యవర్తిగా ఉండి ఇప్పించాడు. ఆ భూమిని సిఐ గోపాలకృష్ణ అమ్మి పెట్టమని శ్యామ్ తో చెప్పగా, ఐదు నెలల్లో భూమిని అమ్మి 10లక్షల లాభం ఇప్పిస్తానని శ్యామ్ మాట ఇచ్చాడు. కానీ ఆ భూమి సమయానికి అమ్మలేకపోవడంతో, ఆ భూమిని నీవే ఉంచుకొని 10 లక్షలు కలిపి డబ్బులు కట్టమని గోపాలకష్ణ శ్యామ్‌కు వేధింపులు మొదలుపెట్టాడు. శ్యామ్ ఇచ్చిన మాటకు కట్టుబడి ఆరు లక్షల రూపాయలను సదరు సిఐకు చెల్లించాడు. మిగతా డబ్బులు ఈనెల 15న కట్టే విధంగా వాయిదా ఉండగా మృతునికి డబ్బులు సమకూరలేదు. ఈ విషయాన్ని సీఐ గోపాలకృష్ణకు శ్యామ్ బ్రతిమిలాడి చెప్పిన కూడా వినకుండా శ్యామ్ ను బెదిరిస్తూ మానసికంగా వేధించాడు. వేధింపులు తట్టుకోలేక చనిపోతానని చెప్పినా నన్నే బెదిరిస్తున్నావా? నీవు చనిపోవడానికి మందు డబ్బా కూడా పంపిస్తాను. నువ్వు తాగి చచ్చిపో, నీవు చచ్చిపోతే నీ పిల్లలే అనాధలు అవుతారు నీవు చనిపోయిన తర్వాత నీ ఇల్లు, భూమి, అమ్ముకొని డబ్బులు వసూలు చేసుకుంటానని పేర్కొంటూ గోపాల కృష్ణ బెదిరింపులకు గురి చేశాడు. దీంతో మానసిక వేదనకు గురైన శ్యామ్ భూపాలపట్నంలో ఉన్న భూమికి భయాన ఇవ్వడానికి పార్టీ వస్తున్నారని ఇంట్లో చెప్పి శుక్రవారం మధ్యాహ్నం 12:30 గంటల ప్రాంతంలో బయటకు వెళ్లాడు. మధ్యాహ్నం3:30 ల ప్రాంతంలో శ్యామ్ భార్య బొడిగె సుజాతకు ఫోన్ చేసి తనకు మొత్తం డబ్బులు కట్టాలని, అందులో వంద రూపాయలు తక్కువైన నీ సంగతి చూస్తానని సిఐ గోపాలకష్ణ తనను ఫోన్‌లో బెదిరించాడని ఆవేదనతో చెప్పాడు. రాత్రి 7:15 గంటల ప్రాంతంలో భూపాలపట్నం లోని మృతుని ఇంటి పక్కన ఉన్న ఉమా అనే మహిళ మృతుని భార్య సుజాతకు ఫోన్ చేసి ఇంటి తలుపులు వేసి ఉన్నాయి కానీ లైట్లు వేయలేదని, తలుపులు కొడితే శ్యామ్ బదులివ్వడం లేదని చెప్పింది. శ్యామ్ భార్య సుజాత వాళ్ల బంధువైన ప్రభాకర్ కు ఫోన్ చేసి ఇంటికి వెళ్లి చూడమని చెప్పగా అతను అక్కడకు చేరుకుని పరిశీలించగా, శ్యామ్ ఫ్యాన్ కు నైలాన్ తాడుతో ఉరి వేసుకుని చనిపోయి ఉన్నాడని తెలిపాడు. తన చావు కారణం సిఐ అని డైరీలో పేర్కొంటూ సీపీకి, కలెక్టర్‌లకు మృతుడు సూసైడ్ నోట్ రాసి పెట్టారు. దీంతో మృతుని భార్య సుజాత బంధువులతో కలిసి శవాన్ని కిందకు దించి పోలీసులకు సమాచారం అందించారు. పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు రియల్ ఎస్టేట్ వ్యాపారి శ్యామ్ హనుమకొండ కు చెందిన కురికాల ఓంకార్ గోపాలకృష్ణ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కాషాయ మయమైన శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం

### 3వందల మంది మాల స్వీకరణ



చిగురుమామిడి ,ఏప్రిల్22( మనంన్యూస్): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి శ్రీస్వయంభు పాముబండ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దివ్య క్షేత్రం శనివారం కాషాయమయింది.శ్రీ హనుమాన్ మాల దీక్షాపరులతో శ్రీరామ నామ సంకీర్తనతో మారుమ్రోగింది. హుస్నాబాద్, చిగురుమామిడి, కోహెడ, సైదాపూర్, ఎల్కతుర్తి, అక్కన్నపేట, మానకొండూర్, కరీంనగర్,సిద్దిపేట, నలుమూలల నుండి 300మందికి పైగా హనుమాన్ మాల దీక్షపరులు గురూజీ హూమేష్ స్వామీచేతుల మీదుగా హనుమాన్ మాల దీక్ష స్వీకరించారు.అనంతరం హనుమాన్ మాలా దీక్షాపరులకు అన్నదాన కార్యక్రమము శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి తపోవన ఆశ్రమంలో నిర్వహించారు. అనంతరం స్వామివారి భక్తులు మాట్లాడుతూ నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి భక్తులు సహకరించాలని వారు కోరారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పర్వదినం



శంకరపట్నం, ఏప్రిల్22( మనం న్యూస్): మత సామరస్యానికి ప్రతీక సర్వమత పవిత్రమైన రంజాన్ పర్వదినాన్ని పురస్కరిం చుకొని శంకరపట్నం మండలంలోని కేశవపట్నం, తాడికల్, మొలంగూర్, అంబాల్‌పూర్ వివిధ గ్రామాల్లో అంగరంగ వైభవంగా హిందూ ముస్లిం భాయ్ భాయ్ అంటూ ముస్లిం లు చిన్న పెద్ద సైతం ఒకరికొకరు అలై బలై తీసుకుంటూ సోదరా భావంతో రంజాన్ పర్వదినం రోజు ముస్లింలు స్వీట్ పానీయాలను ఇంటింటికి పంచుతూ ఉత్సాహాన్ని నింపారు.

## శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

### ఆలయానికి పోట్టెత్తిన భక్తులు



వీణవంక-ఏప్రిల్22 (మనంన్యూస్): మండలంలోని మామిడాలపల్లి గ్రామంలో కొలువైన శ్రీ పద్మావతి- శ్రీ గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైశాఖమాసం అక్షయతృతీయ, శనివారము లను పురస్కరించుకొని అర్చకులు సంతోష్‌చార్యులు, నరసింహచార్యులు ప్రాత:కాలసమయమున స్వామి అమ్మవార్లకు అభిషేకాలు,సుప్రభాతసేవ, అర్చనలు, అష్టోత్తరశతనామావళి పూజలు నిర్వహించారు. అక్షయతృతీయ, శనివారము సందర్భంగా ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. అనంతరం గోవిందా మాలదారులు గ్రామ సంకీర్తనలో పాల్గొని పురవీధులగుండా భజన చేస్తూ శకటంపై స్వామివారిని ఊరేగించారు. అనంతరం కేశిరెడ్డి వెంకట్‌రెడ్డి రజిత దంపతులు గోవిందామాల దీక్షాస్వాములకు, భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వైస్ చైర్మన్ గాదె రమణారెడ్డి తో పాటు కమిటీ సభ్యులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.